## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXIV/92/2023**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 18.11.2023 (శనివారం) నుండి 22.11.2023 (బుధవారం) వరకు**

**గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)**

**భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.**

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 29 నుండి 34 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 14 నుండి 24 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణం:**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 31 నుండి 36 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 15 నుండి 24 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.**

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- నీటి వసతి గల ప్రాంతాలలో రబీ వరి నారుమడిని నవంబర్ 15వ తేదీ తరువాత పోసుకోడానికి అనుకూలం.
- రబీ వరి నామడిని పోసుకోవడం నవంబర్ 30వ తేదీ వరకు పూర్తి చేసుకోవాలి.
- రబీలో స్వల్ప కాలిక వరి రకాలతో నారు పోసుకోవడానికి అనుకూలం.

వరి

- రాష్ట్రంలో పస్తుతం వరి పంట పూత, గింజ పాలు పోసుకోనె దశ, గింజ గట్టిపడే దశ నుండి పంట కోత దశలో ఉంది.
- పంట కోతకు 10రోజుల ముందు నీటి తడులు ఇవ్వండం ఆపాలి.
- వరి యంత్రాలతో కోసేటప్పుడు వరి కొయ్యలు సాధ్యమైనంత వరకు నేలకు దగ్గరగా ఉండే విధంగా కోసుకోవాలి.
- వరి సాగు చేసే రైతులు వరిగట్లను శుభ్రంగా ఉంచుకోవాలి లేనట్లయితే గట్లమీద ఉండే కలుపు మొక్కలపైన కాండం తొలుచు పురుగు, సుడిదోమ మరియు అగ్గి తెగులు కలుగచేసే కారకాలు నివసించి వరి పంటను ఆశించును.
- వరిలో మానిపండు తెగులు గమనించడమైనది. నివారణకు 1.0 మి. లీ ప్రోపికోనజోల్ లేదా 1.0 గ్రా. కార్బెండజిమ్ లేదా 0.4 ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ + టేబుకోనజోల్ మందును లీటరు నీటికి కలిపి (10-15శాతం వెన్ను బయటకు వచ్చిన సమయంలో) పిచికారి చేయాలి.
- వరిలో ఆకుముడత గమనించడమైనది. నివారణకు, 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా 0.4 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ లేదా 0.1మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.6 గ్రా. లేదా ఐసోప్రోథైయోలిన్ 1.5 మీ.లీ. లేదా కాసుగామైసిన్ 2.5

మి.లీ. లేదా ట్రైసైక్లోజోల్ + మ్యాంకోజేబ్ మిశ్రమ మందు 2.5గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- వరిలో ఆకుల కొనలనుండి క్రింది వైపుకు ఎండినట్లయితే బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులుగా గమనించవలెను. నివారణకు
  - నత్రజని ఎరువులను వేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి మరియు పొలం నుండి నీటిని తీసివేయాలి.
  - ప్లాంటోమైసిన్ 0.2గ్రా. + కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రా. లేదా అగ్రిమైసిన్ 0.4గ్రా. + కాపర్ఆక్సి క్లోరైడ్ 3గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో కాండంతొలుచు పురుగు నివారణకు పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకి 10 కిలోల చొప్పున వేసిన రైతులు పొట్ట దశలో 0.3 మి. లీ. క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. టెట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో కాండం కుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 1.0 మి.లీ ప్రోపికొనజోల్ లేదా 2.0 మి.లీ హెక్సాకొనజోల్ లేదా 1మి.లీ. టేబుకొనజోల్ మందును లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో 2సార్లు పిలకలు క్రిందివరకు తడిచేలా పిచికారి చేయాలి.
- వరిలో కంకినల్లి గమనించడమైనది. నివారణకు 5 మి.లీ. డైకోఫాల్ లేదా 1 మి.లీ. స్పైరోమేసిఫిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో మెడవిరుపు తెగులు గమనించడమైనది. నివారణకు 2.5 గ్రా. ట్రైసైక్లోజోల్ + మాంకోజేబ్ లేదా 1.6 మి.లీ. ఐసోప్రోథయోలేన్ లేదా 2.5 మి.లీ. కాసుగామైసిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉధృతి అధికంగా ఉన్నట్లయితే 1 మి.లీ. అజాక్సీస్ట్రోబిన్ + ట్రైసైక్లోజోల్ లేదా 0.4 గ్రా. టెబుకోనజోల్ + ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 75 డబ్ల్యు జి లేదా 2 మి.లీ. పికాక్సీస్ట్రోబిన్ + ట్రైసైక్లోజోల్ లేదా 1 మి.లీ. ఆజాక్సీస్ట్రోబిన్ + డైఫెన్ కొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరిలో సుడిదోమ గమనించడమైనది. ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు నివారణకు, ఎసిఫేట్ + ఇమిడాక్లోప్రిడ్ @ 1.5గ్రా. మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరి అంకురం దశలో ఎలుకలు గమనించడమైనది. నివారణకు,
  - సామూహికంగా రైతులు నివారణ చర్యలు చేపట్టాలి.
  - పొలం గట్లను శుభ్రంగా ఉంచుకోవాలి. గట్లను పదునైన పారాతో చేక్కుకోవాలి.
  - ఎలుక కన్నాలను / బొరియలను మూసివేయాలి.
  - కన్నాలలో పొగను పంపించడంద్వారా ఎలుకలను నెమ్మదిగా నివారించవచ్చు.

## ప్రత్తి

- రాష్ట్రంలో ప్రత్తి పంట కాయ వృద్ధి చెందే దశ నుండి కాయ పగిలి ప్రత్తి ఏరే దశలో ఉంది (120-135 DAS).
- ప్రత్తిలో తక్కువ నీటి తేమ వలన వడలు తెగులు గమనించడమైనది. నివారణకు, నీటి వసతి గల ప్రాంతాలలో తేలికపాటి నీటి తడులు ఇవ్వాలి.
- ప్రత్తిలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు
    - గుడ్లు మరియు పిల్ల పురుగులను జల్లెడఆకులతో సహా సేకరించి నాశనం చేయాలి
    - ముందు జాగ్రత్తగా 5శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి
    - ఉద్ధృతి తక్కువగా ఉన్నప్పుడు నివారణకు 1మి.లీ. నోవల్యూరాన్ లేదా 0.5గ్రా. ఇమమేక్టిన్ బెంజోఏట్ లేదా 0.3మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో పిండినల్లి గమనించడమైనది. నివారణకు
    - పొలం చుట్టు ఉన్న కలుపు మొక్కలను నివారించాలి
    - 3 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 2గ్రా. ఎసిఫేట్ + 1మి.లీ. ట్రైటాన్ లేదా సోడోవిట్ లేదా 0.5 to 1.0 గ్రా. సర్ఫ్ మందును లీటరు నీటికి కలిపి మొక్క పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి.
- ప్రత్తిలో బూడిద తెగులు గమనించడమైనది. నివారణకు, 3గ్రా. నీటిలో కరిగే గంధకం లేదా 2మి.లీ. హెక్సాకొనజోల్ లేదా 0.6గ్రా. టేబుకొనజోల్ + ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో టొబాకోస్ట్రీక్ వైరస్ తెగులు గమనించడమైనది. నివారణకు,
    - గట్ల వెంబడి ఉండే వయ్యారిభామ, ఉత్తరేణి, గడ్డి చామంతి వంటి కలుపు మొక్కలను పూతకు రాకముందే పీకి తగులబెట్టాలి.
    - తామర పురుగులను అరికట్టడం వల్ల ఈ వ్యాధి వ్యాప్తిని కొంత మేరకు నివారించవచ్చు.
    - తామర పురుగుల నివారణకు 5మి.లీ. 1500పిపియం వేపనూనె + 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.25మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ లేదా 0.2గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 0.2గ్రా. థయోమిథాక్సామ్ లేదా 1.25గ్రా. డైఫెన్ థయూరాన్ మందును వారం వ్యవధిలో రెండుసార్లు మార్చి మార్చి మొక్కల మొదళ్ళు తడిచేలా పిచికారి చేయాలి.
- ప్రత్తిలో బాక్టీరియా ఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ + 0.1గ్రా. ప్లాంటామైసిన్ లేదా పొషామైసిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- ప్రత్తిలో కాయకుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 1మి.లీ. క్రెసాక్సిమ్ మిథైల్ లేదా 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ + 0.2గ్రా. పోషామైసిన్ లేదా ప్లాంటామైసిన్ లేదా 0.1 గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ మిశ్రమ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో గులాబి రంగు పురుగు గమనించడమైనది. నివారణకు
    - పొలం గట్లను శుభ్రంగా ఉంచాలి
    - పొలంనుండి గుడ్డి పురుగులను ఏరి నాశనం చేయాలి.
    - నివారణకు 2మి.లీ. క్వినాల్ ఫాస్ లేదా 1.5గ్రా. థయోడికార్బ్ లేదా 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ లేదా 0.4 గ్రా. ఇమమెక్టిన్ బెంజోయేట్ మందును లీటరు నీటికి కలిపి వారం నుండి 10 రోజులకు ఒకసారి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో రసం పీల్చే పురుగులు గమనించడమైనది. నివారణకు
    - ముందు జాగ్రత్తగా కాండానికి మందు పూసే పద్ధతిలో మోనోక్రోటోఫాస్ + నీరు (1:4 నిష్పత్తి) మిశ్రమ ద్రావణాన్ని 30 మరియు 45 రోజుల పంట దశలో కాండం మీద పూయాలి.
    - పురుగుల ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. వేపనూనె, పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు నివారణకు 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 0.2 గ్రా. ఎసిటామిప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
    - ప్రత్తిలో పెనుబంక గమనించడమైనది. నివారణకు, ఫ్లునికామిడ్ 0.4గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## జొన్న

- జొన్నలో మొవ్వ తొలచు ఈగ గమనించడమైనది. నివారణకు 2మి.లీ. కార్బోసల్ఫాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మొక్కజొన్న

- మొక్కజొన్నలో కత్తెర పురుగు గమనించడమైనది. నివారణకు
    - 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.
    - మోకాలు ఎత్తుదశలో ఉన్న పైరులో ఒక కిలో సున్నం మరియు 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడులలో వేసి కత్తెర పురుగును నివారించుకోవలెను .

## కంది

- రాష్ట్రంలో కంది పంట శాకీయ మరియు పూమొగ్గ దశలో ఉంది (120-135 DAS).
- కందిలో శనగపచ్చ పురుగు నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.

- శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.
- శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.
- పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.
- ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 2మి.లీ. క్వినాల్ ఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- కందిలో మారుక మచ్చల పురుగు గమనించడమైనది. నివారణకు, 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ తో పాటు 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కందిలో పేనుబంక గమనించడమైనది. నివారణకు, 2మి.లీ. డైమిథోయేట్ లేదా 1.6మి.లీ. మోనోక్రోటోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కంది పంటలో ఫైటాప్తోర ఎండుతెగులు గమనించడమైనది. నివారణకు 2 గ్రా. మెటలాక్సిల్ మందును లీటరు నీటికి కలిపి తెగులు ఆశించిన మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి.
- కందిలో ఆకుచుట్టు పురుగు గమనించడమైనది. నివారణకు 1.6 మి.లీ. మొనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్ఫాస్ 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

### యాసంగి పెసర మరియు మినుము

- పెసర మరియు మినుము పంటలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు
  - పొలంనుండి గుడ్ల సముదాయాన్ని ఎరివేయాలి.
  - జల్లెడగా ఉన్న పిల్ల పురుగులతో ఉన్న ఆకులను ఏరి నాశనం చేయాలి.
  - నివారణకు 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ లేదా 1.6మి.లీ. మొనోక్రోటోఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- పెసర మరియు మినుము పంటలో రసం పీల్చే పురుగులు గమనించడమైనది. నివారణకు, 1.6 మి.లీ. మొనోక్రోటోఫాస్ లేదా 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.2గ్రా. ఎసిటామిప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- పెసర మరియు మినుము పంటలో కలుపు నివారణకు 300మి.లీ. ఇమాజితాపిర్ లేదా 800 మి.లీ. ప్రోపాక్విజాఫాప్ + ఇమాజితాపిర్ మందును ఎకరాకు పంట మొలకెత్తిన తరువాత (15-20 రోజుల మధ్యలో) 2-3 ఆకుల కలుపు దశలో పిచికారి చేయాలి.

## యాసంగి వేరుశనగ

- యాసంగి వేరుశనగలో టిక్కా ఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు,
  - ముందు జాగ్రత్త చర్యగా 1గ్రా. టేబుకొనజోల్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి.
  - 2 గ్రా. క్లోరోథాలోనిల్ లేదా 1 మి. లి. టేబుకోనజోల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో మొదలు కుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 2గ్రా. కార్బండజిమ్ + మాంకోజేబ్ మిశ్రమ మందును లీటరు నేటికి కలిపి మొక్కల మొదళ్ళ దగ్గర నేలను తడిచేటట్లు పిచికారి చేయాలి.
- వేరుశనగలో ఆకుముడత పురుగు గమనించడమైనది. నివారణకు 2.5మి.లీ. క్లోరిపైరిపాస్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు,
  - జల్లెడ ఆకులు ఏరి పురుగులను నాశనం చేయాలి.
  - ఎకరానికి 10-15పక్షి స్థావరాలను ఏర్పర్చుకోవాలి.
  - పురుగులు చిన్నవిగా ఉన్నప్పుడు 5శాతం వేపగింజల కషాయం పిచికారి చేయాలి.
  - ఎదిగిన లార్వా నివారణకు 1మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.2మి.లీ. ఫ్లూబెండమైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మిరప

- మిరపలో రసంపీల్చే పురుగులు గమనించడమైనది. నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- **మిరపలో పూత పురుగు గమనించడమైనది. నివారణకు, పూత దశలో 5 మీ.లి వేప నూనె లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటె 1.6 మీ.లి కార్బోసల్ఫాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.**
- మిరపలో కాయకుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో నులి పురుగులు గమనించడమైనది. నివారణకు,
  - ముందు జాగ్రత్త చర్యగా ఎకరానికి 200కిలోల వేపపిండి వేసుకోవాలి.
  - ఆశించిన తోటలో ఎకరానికి 12 కిలోల చొప్పున కార్బోఫ్యూరాన్ 3G గుళికలను వేసుకోవాలి.

- మిరపలో బూడిద తెగులు గమనించడమైనది. నివారణకు, 3గ్రా. నీటిలో కరిగే గంధకము లేదా 1మి.లీ. అజాక్సిస్ట్రోబిన్ లేదా 2.5గ్రా. టేబుకొనజోల్ + గంధకము లేదా 1.5గ్రా. కార్బండజిమ్ + మాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో పచ్చ రబ్బరు పురుగు గమనించడమైనది. నివారణకు
  - ఎకరానికి 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి
  - గుడ్లు మరియు పిల్ల పురుగులను ఏరి నాశనం చేయాలి.
  - నివారణకు 0.5మి.లీ. ఫ్లూబెండమైడ్ + థయోక్లోప్రిడ్ లేదా 1.2మి.లీ. ఏమమేక్టిన్ బెంజోఏట్ + ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో తెల్ల నల్లి (క్రింది ముడత) గమనించడమైనది. నివారణకు, 0.4గ్రా. ఎమమేక్టిన్ బెంజోఏట్ లేదా 1.5గ్రా. డైఫెన్ థయూరాన్ లేదా 1మి.లీ. స్పైరోమేసిఫెన్ లేదా 0.34మి.లీ. ఫెన్ ప్రోపాత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో శనగపచ్చ పురుగు గమనించడమైనది. నివారణకు, 0.5 మి.లీ. ఫ్లూబెండమైడ్ + థయాక్లోప్రిడ్ లేదా 1.2మి.లీ. ఏమమేక్టిన్ బెంజోఏట్ + ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో ఎండుతెగులు గమనించడమైనది. నివారణకు 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా 2.5గ్రా. మాంకోజేబ్ లేదా 1మి.లీ. ప్రోపికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో కొమ్మ ఎండు తెగులు గమనించడమైనది. నివారణకు, 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా 2.5 గ్రా. మ్యాంకోజేబ్ లేదా 1మి.లీ. ప్రోపికొనజోల్ లేదా 2గ్రా. కాప్టాన్ + హెక్సాకొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో పొగాకు లద్దె పురుగు గమనించడమైనది. నివారణకు, 0.75మి.లీ. నోవల్యూరాన్ లేదా 0.25మి.లీ. స్పైనోసాడ్ లేదా 0.2మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు గమనించడమైనది. నివారణకు, 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ + 0.1గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ మందును లీటరు నీటికి 10-15రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- మిరపలో తామర పురుగులు గమనించడమైనది. నివారణకు, 1.5గ్రా. అసిఫేట్ లేదా 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3గ్రా. థయోమిథాక్సం లేదా 1.0గ్రా. డైఫెన్ థయోరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో కోయినోఫోర కొమ్మకుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు, 3 గ్రా. పైరాక్లోస్ట్రోబిన్ + మెటిరామ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- మిరపలో జెమిని వైరస్ (ఆకుముడత) తెగులు గమనించడమైనది.  నివారణకు
  - వ్యాధి సోకిన మొక్కలను పీకి నాశనం చేయాలి
  - పొలం లో కలుపు మొక్కలను నివారించాలి.
  - పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకు 8-10 చొప్పున అమర్చాలి.
  - నివారణకు 1.5 మి.లీ. పైరిప్రాక్సిఫెన్ లేదా 1.0 మి.లీ. పైరిప్రాక్సిఫెన్ + ఫెన్ ప్రోపాత్రిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

వంగ

- వంగలో రసం పీల్చే పురుగుల నివారణకు, 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి ప్రధాన పొలంలో పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు నివారణకు ఎకరానికి 10-15 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి.  తలలను త్రుంచి 10000 పి.పి.యమ్ వేపనూనెను 3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.  పురుగు ఉదృతి ఎక్కువగా ఉంటే 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్.

టమాట

- టమాటలో పొగాకు లద్దెపురుగు, శనగ పచ్చ పురుగు మరియు సూది పురుగుల నివారణకు
  - ఉదృతిని గమనించడానికి ఎకరాకు 10 చొప్పున లింగాకర్షకబుట్టలు అమర్చుకోవాలి.
  - అజాడిరక్టిన్ (వేపనూనె) 10000 పి.పి.ఎం 2-3 మి.లీ. మందును లీటరు నీటికి కలిపి 10 రోజులకు ఒకసారి పిచికారి చేయాలి.
  - ఈ పురుగుల ఉదృతి ఎక్కువగా ఉన్నప్పుడు 1.5 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- టమాటలో ఆకుమాడు తెగులు గమనించడమైనది.  నివారణకు 3 గ్రా. మాంకోజేబ్ లేదా 1 మిలీ. ప్రోపికొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- టమాటలో తెల్ల దోమ గమనించడమైనది.  నివారణకు,
  - పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకు 8-10 చొప్పున అమర్చాలి.
  - 0.3గ్రా. థయోమిథాక్సాం లేదా 0.3మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

పసుపు

- పసుపులో దుంప, వేరుకుళ్ళు తెగులు గమనించడమైనది.  నివారణకు 2గ్రా. కాప్టాన్ లేదా 3గ్రా. కాపర్ఆక్సీక్లోరైడ్ మందును మొక్కల మొదళ్ళు తడిచేలా పోయాలి.

- దుంప తొలుచు ఈగ ఆశించకుండా ముందు జాగ్రత్త చర్యగా ఎకరాకు 100కిలోల వేప పిండిని మొక్కల మధ్య వేయాలి.

## బత్తాయి మరియు నిమ్మ

- బత్తాయిలో బంక తెగులు గమనించడమైనది. నివారణకు.
  - బంక కారి కుళ్ళిన బెరడును పూర్తిగా గోకి బార్డోపేస్టు లేదా కాపర్ ఆక్సిక్లోరైడ్ పేస్టు లేదా మెటలాక్సిల్ పేస్టు చెట్లకు పూయాలి.
  - కొమ్మలపై వచ్చే బంక తెగులు నివారణకు 1గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి 15రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
  - కాయలు ఉన్న తోటకు రెండు రింగుల పద్దతి లేదా డ్రిప్ పద్దతిలో నీరు కట్టడం మంచిది.
- బత్తాయిలో మంగునల్లి గమనించడమైనది. నివారణకు, 3గ్రా. నీటిలో కరిగే గంధకము లేదా 3మి.లీ. డైకోఫాల్ లేదా 1మి.లీ. ప్రాపర్ జైట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- నిమ్మలో పల్లాకు తెగులు గమనించడమైనది. న్వారణకు 5గ్రా. జింక్ సల్ఫేట్ + 2గ్రా. మాంగనీస్ సల్ఫేట్ + 2గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ + 2గ్రా. ఫెర్రాస్ సల్ఫేట్ + 1గ్రా. బోరాక్స్ + 6గ్రా. క్యాల్షియం లేదా సున్నం + 10గ్రా. యూరియా మిశ్రమాన్ని లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మామిడి

- మామిడిలో తేనె మంచు పురుగు, పిండి నల్లి మరియు పొలుసు పురుగుల ఉధృతి గమనించడమైనది. నివారణకు, 0.3 మి.లీ. ఇమిడక్లోప్రిడ్ + 2.5 మి. లి వేప నూనె మరియు 1 గ్రా. కార్బండజిం లేదా 2 గ్రా. మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి ప్రధాన కాండం, ప్రాథమిక కొమ్మలు మరియు ఆకులు తడిచేలా పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

# PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

Agro Climate Research Centre (ACRC),
Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.

Bulletin No. XXXIV/92/2023

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

FROM DATE: 18.11.2023(Saturday) TO 22.11.2023 (Wednesday)

Grameen Krishi Mausam Seva (GKMS Project)

INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During last three days, dry weather prevailed over different parts of the State. The maximum and minimum temperatures ranged between 29°C to 34°C and 14°C to 24°C respectively.

## Forecasted weather for the next 5 days:

As per the forecast received from Meteorological Centre, Hyderabad, dry weather may prevail over different parts of the state during next five days. The maximum and minimum temperatures are likely to range between 31°C to 36°C and 15°C to 24°C respectively.

## Weather based Agromet Advisories

- Farmers are advised to take up the Rabi rice nurseries from 15th November onwards with assured irrigation.
- Advised to complete the Rabi rice nurseries by end of the 30th November.
- Advised to take up sowing of rice nurseries with short duration varieties for Rabi season.

### Rice

- Crop is at panicle initiation, flowering, milking stage, grain hardening and physiological maturity stages.
- Stop irrigating the field 10 days before the harvesting
- While harvesting the paddy with harvesters, leaving the stubbles very close to the ground as much as possible.
- Farmers are advised to keep the paddy field bunds clean as the weeds present on the bunds acts as a alternate host for paddy Stem Borer, BPH and Blast.
- **Incidence of False Smut is noticed in Rice. To control, spray Propiconazole @ 1.0ml or Carbendazim @ 1.0g or Trifloxystrobin + Tebuconazole @ 0.4g per liter of water (at 10-15% panicle emergence stage).**
- Incidence of Leaf Folder is noticed in Rice. To control, spray Cartap Hydrochloride @ 2 g or Chlorantriniliprole @ 0.4 ml or Flubendiamide @ 0.1 ml per litre of water.
- **Prevailing weather conditions are congenial for incidence of Blast disease in rice. Monitor the incidence of the disease and if noticed, spray Tricyclazole @ 0.6 g or Isoprothiolane @ 1.5 ml or Kasugamycin @ 2.5 ml or Tricyclazole + Mancozeb @ 2.5g per litre of water.**
- **To control Stem Borer, farmers are advised to spray Chlorantriniliprole @ 0.3 ml or Tetraniliprole @ 0.5 ml per liter of water at booting stage, those who are already applied Carbofuran 3G granules @ 10 kg per acre at Tiller Initiation to Tillering stage in endemic areas.**
- **Incidence of Stem Rot disease is noticed in Rice. To control spray up to the bottom of the tillers either Propiconazole @ 1 ml or Hexaconazole @ 2 ml or Tebuconazole @ 1ml per liter of water twice at 15 days interval.**
- **Incidence of Panicle Mite is noticed in rice. To control, spray Dicofol @ 5 ml or Spiromesifen @ 1 ml per liter of water.**
- **Incidence of Neck Blast disease is noticed in rice. To control, spray Tricyclazole + Mancozeb @ 2.5 g or Isoprothiolane @ 1.6 ml or Kasugamycin @ 2.5 ml per litre of water. If incidence is severe Azoxystrobin + Tricyclazole @ 1 ml or Tebuconazole + Trifloxystrobin @ 0.4 g or Picoxystrobin + Tricyclazole @ 2 ml or Azoxystrobin + Difenoconazole @ 1 ml per liter of water.**
- **Incidence of BPH is noticed in Rice. To control spray Acephate + Imidachloprid @ 1.5 g per liter of water if incidence is less.**
- Incidence of Rat is noticed in Rice at panicle initiation stage. To control,
  - Control measures should be followed on community basis.
  - Keep the paddy field bunds clean and trimming of the bunds with spade.

- Advised to close the rat holes with mud.
- Advised to Fumigates the rat holes to kill the rats slowly.

## Cotton

- Crop is at boll development, boll bursting and picking stage (120-135 DAS).
- Wilt is noticed in cotton due to moisture stress. To overcome advised to irrigate the crop wherever irrigation facility is available.
- **Incidence of Spodoptera is noticed in cotton. To control,**
  - **Manually collect and destroy egg masses and newly emerged larvae**
  - **Initial stage advised to spray 5% NSKE**
  - **Advised to spray Novaluron @ 1 ml or Emamectin Benzoate @ 0.5g or Flubendiamide @ 0.3 ml per liter of water.**
- Incidence of Mealy Bug is noticed in cotton. To control
  - Remove the weeds and keep the bunds clean
  - Profenophos @ 3 ml or Acephate @ 2g + Triton or Sodovit @ 1ml or Surf @ 0.5 to 1.0 g per liter of water.
- **Incidence of Grey Mildew is noticed in cotton. To control, spray Wettable Sulphur @ 3g or Hexaconazole @ 2 ml or Tebuconazole + Trifloxystrobin @ 0.6g per liter of water.**
- Incidence of Tobacco Streak Virus is noticed in cotton. To control, spray
  - Advised to clean the Parthenium, Tridax and Tribulus before flowering.
  - By controlling the Thrips we can avoid spread of virus.
  - To control the Thrips spray 1500 PPM Neem Oil @ 5ml + Fipronil @ 2.0ml or Imidacloprid @ 0.25 ml or Acetamiprid @ 0.2g or Thiamethoxam @ 0.2g or Diafenthiuron @ 1.25g per liter of water twice in a week by altering the chemicals at the bottom of the plants.
- **Incidence of Bacterial Leaf Blight is noticed in cotton. To control, spray Copper-Oxy-Chloride @ 3g + Plantomycin or Paushamycin @ 0.1g per liter of water.**
- **Incidence of pink boll worm is noticed in Cotton. To control advised to follow IPM measures**
  - **Keep the bunds clean**
  - **Collect and destroy the affected rosette flowers**
  - **If needed go for spraying of Quinalphos @ 2.0 ml or Thiodicarb @ 1.5g or Chlorpyriphos @ 2.5 ml or Emamectin Benzoate @ 0.4g per liter of water at 7-10 days interval.**
- **Sucking pests incidence is noticed in cotton.**
  - **As a prophylactic measure advised to go for stem application of Monocrotophos + Water at 30 and 45 days after sowing in the ratio of 1:4.**
  - **If incidence is very low advised to go for spraying of Neem oil @ 5 ml. If incidence is severe spray Acephate @ 1.5 g or Monocrotophos @ 1.6 ml or Acetamiprid @ 0.2 g per liter of water.**
  - **Incidence of Aphids is observed in Cotton. Advised to spray Flonicamid @ 0.4g per liter of water.**

## Jowar

- **Incidence of Shoot fly is noticed in Jowar. To control, spray Carbosulfan @ 2 ml per liter of water.**

## Maize

- **Incidence of Fall Army Worm is observed in maize.**
  - **To control spray Chlorantriniliprole @ 0.4 ml or Spinotorum @ 0.5 ml per liter of water inside the whorls.**
  - **Farmers are advised to apply mixture of Sunnam (Calcium) + Sand (1:9 ratio) in the whorls of maize plant at knee high stage to control the Fall Army Worm.**

## Redgram

- Crop is at flower bud initiation to pod formation stage (120-135 DAS).
- **To control Helicoverpa in Redgram, adopt the following measures**
  - **Arrange 10-15 bird perches per acre to facilitate picking up of larvae**
  - **Arrange 4 pheromone traps per acre to monitor the pest**
  - **Spray 5 % NSKE to kill the eggs and early instar larvae**
  - **At initial stages advised to spray Acephate @ 1.5 g or Quinalphos @ 2 ml per liter of water.**
- **Incidence of Maruca is noticed in Redgram. To control, Spray Chlorpyriphos @ 2.5 ml or Novaluron @ 0.75 ml along with Dichlorvos @ 1.0 ml per litre of water.**
- Incidence Aphids is noticed in Redgram. To control, spray Dimethoate @ 2 ml or Monocrotophos @ 1.6 ml per liter of water.
- Incidence of Phytophthora stem blight disease is observed in Redgram. To control soil drench with Metalaxyl @ 2 g per litre of water.
- **Incidence of Leaf Webber is noticed in Redgram. To control, spray Monocrotophos @ 1.6 ml or Quinalphos @ 2.5 ml or Chlorpyriphos @ 2.5 ml per liter of water.**

## Greengram and Blackgram

- **Incidence of Spodoptera is noticed in Greengram and Blackgram. To control adopt the following measures**
  - **Collect and destroy the egg masses**
  - **Collect larvae along with the leaves and destroy**
  - **Spray Chlorpyriphos @ 2.5 ml or Monocrotophos @ 1.6ml per liter of water.**
- **Incidence of Sucking Pests is noticed in Greengram and Blackgram. To control, spray Monocrotophos @ 1.6 ml or Fipronil @ 2 ml or Acetamiprid @ 0.2g per liter of water.**
- **To control weeds in Greengram / Blackgram after emergency of the crop (15-20 days after sowing) advised to spray Imazethapyr @ 300 ml or Propaquizafop + Imazethapyr @ 800 ml per acre at 2-3 leaf stage of the weed.**

## Yasangi Groundnut

- **Incidence of Tikka Leaf Spot disease is noticed in Groundnut. To control,**
  - **As a prophylactic measure treat the seed with Tebuconazole @ 1g per kg of seed.**
  - **Chlorothalonil @ 2 g or Tebuconazole @ 1ml per liter of water.**
- **Incidence of Collar Rot disease is noticed in Groundnut. To control, soil drench with Carbendazim + Mancozeb @ 2g per liter of water around the affected plants.**
- **Incidence of Leaf Miner is noticed in groundnut. To control, spray Chlorpyriphos @ 2.5 ml or Acephate @ 1.5g per liter of water.**
- **Incidence of Spodoptera is noticed in Groundnut. To control,**
  - **Collect and destroy the affected leaves**
  - **Arrange 10-15 bird perches per acre**
  - **Spray 5% Neem oil to control early instar larvae.**
  - **In severe incidence spray Novaluron @ 1ml or Flubendiamide @ 0.2 ml per liter of water.**

## Chilli

- **Incidence of sucking pests is noticed in Chillies. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.**
- **Incidence of Blossom midge is noticed in Chillies. To prevent, spray Neem oil@5 ml per litre of water or to control spray Carbosulfan@1.6 ml per litre of water.**
- **Incidence of Fruit Rot is noticed in Chillies. To control spray Copper-Oxy-Chloride @ 3 g or Mancozeb @ 2.5g or Propiconazole @ 1 ml per liter of water.**
- **Incidence of Nematode is noticed in chillies. To control,**
  - **As a preventive measure apply 200 kg of Neem Powder per acre.**

- **Advised to apply Carbofuran 3G @ 12 kg per acre in affected fields.**

- **Incidence of Powdery Mildew is noticed in chillies. To control, spray Wettable Sulphur @ 3 g or Azoxystrobin @ 1 ml or Tebuconazole + Sulphur @ 2.5 g or Carbendazim + Mancozeb @ 1.5 g per liter of water.**
- **Incidence of Mites (downward curling) is noticed in chillies. To control, spray Emamectin Benzoate @ 0.4g or Diafenthiuron @ 1.5 g Spiromesifen @ 1 ml or Fenpropathrin @ 0.34 ml per liter of water.**
- **Incidence of Helicoverpa is noticed in chillies. To control, spray Flubendiamide + Thiacloprid @ 0.5 ml or Emamectin Benzoate + Fipronil @ 1.2 ml per liter of water.**
- **Incidence of Twig Blight is noticed in chillies. To control, spray Copper-Oxy-Chloride @ 3g or Mancozeb @ 2.5 g or Propiconazole @ 1 ml or Captan + Hexaconazole @ 2 g per liter of water.**
- **Incidence of Spodoptera is noticed in Chillies. To control, spray Novaluron @ 0.75ml or Spinosad @ 0.25 ml or Flubendiamide @ 0.2 ml or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.**
- **Incidence of Bacterial Leaf Spot disease is noticed in Chillies. To control, spray Copper-Oxy-Chloride @ 3g + Streptocycline @ 0.1 g per liter of water twice at 10-15 days interval.**
- **Incidence of Thrips is noticed in chillies. To control, spray Acephate @ 1.5g or Fipronil @ 2 ml or Thiamethoxam @ 0.3g or Diafenthiuron @ 1 g per liter of water.**
- **Incidence of Coneophora stem rot is noticed in Chillies. To control, spray Pyraclostrobin + Metiram @ 3 g per liter of water.**
- **Incidence of wilt is noticed in chillies. To control spray Copper-Oxy-Chloride @ 3 g @ Mancozeb @ 2.5 g or Propiconazole @ 1 ml per liter of water.**
- **Incidence of Gemini virus is noticed in chillies. To control**
  - **Advised to uproot the affected plants.**
  - **Advised to remove the weeds in and around the fields.**
  - **Arrange yellow sticky traps 8-10 per acre.**
  - **Advised to spray Pyriproxyfen @ 1.5 ml or Pyriproxyfen + Fenpropathrin @ 1.0 ml per liter of water.**

## Brinjal

- To control sucking pests in brinjal, advised to spray Neem oil @ 5 ml per liter of water in the main field.
- **To control shoot and fruit borer install 08-10 pheromone traps per acre followed by spraying of Neem Oil 10000 PPM @ 3 ml per liter of water as prevent measure. Pinching of shoot tips is also advised. If incidence is more spray Flubendiamide @ 0.25 ml or Emamectin Benzoate @ 0.4 g.**

## Tomato

- To control Spodoptera, Helicoverpa and Pin Worm.
  - Arrange 10 pheromone traps per acre to monitor the incidence
  - As a preventive measure during initial stage spray Azadirachtin 10000 PPM @ 3 ml per liter of water.
  - If incidence is more spray Novaluron @ 1.5 ml or Emamectin Benzoate @ 0.4g or Flubendiamide @ 0.25 ml or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.
- Incidence of Early Blight is noticed. To control, spray Mancozeb @ 3 g or Propiconazole @ 1ml per liter of water.
- Incidence of White Fly is noticed. To control,
  - Arrange yellow sticky traps 8-10 per acre.
  - Spray Thiomethoxim @ 0.3 g or Imidachloprid @ 0.3 ml per liter of water.

## Turmeric

- **Incidence of Rhizome Rot disease is noticed in Turmeric. To control, soil drench with Captan @ 2g or Copper Oxy Chloride @ 3 g per liter of water.**
- **As a prevent measure, to control Rhizome Fly apply 100 kg of Neem Cake powder per acre in between the rows.**

## Citrus / Sweet Orange

- **Incidence of Gummosis is noticed in Sweet Orange. To control,**
  - **Scrape the affected bark of the trunk and apply Bordeaux paste or Copper-Oxy-Chloride paste or Metalaxyl paste on affected bark.**
  - **To control the Gummosis on branches or twigs spray Carbendazim @ 1g per liter of water twice at 15 days interval.**
  - **Irrigate the orchard in double ring method or drip method**
- **Incidence of Mangu Mite is noticed in Sweet Orange. To control, spray Wettable Sulphur @ 3 g or Dicofol @ 3 ml or Propargite @ 1ml per liter of water.**
- Incidence of Micronutrient Deficiency is noticed in Citrus. To correct spray mixture of Zinc Sulphate @ 5g + Manganese Sulphate @ 2g + Magnesium Sulphate @ 2g + Ferrous Sulphate @ 2g + Borax @ 1g + Calcium/Lime @ 6g + Urea @ 10g per liter of water.

## Mango

- Incidence of Hoppers, Mealy Bugs and Scale Insects are noticed in Mango due to recent rains. To control, spray Imidachloprid @ 0.3ml + Neem Oil @ 2.5 ml and Carbendazim @ 1g or Mancozeb @ 2g per liter of water on main stem and primary branches.

Principal Scientist (Agro) & Head
Agro Climate Research Centre (ACRC),
PJTSAU, Rajendranagar, Hyd-30.